క్లుప్తంగా

దంచికొట్టిన వర్షం

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురువడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చేతికివచ్చిన సోయాబిన్, మొక్కజొన్న, పత్తి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. చేసిన అప్పులు ఎలా తీర్చలో అర్థం కాని పరిస్థితి రైతులది. కనీస దిగుబడి వచ్చే అవకాశం లేదని రైతులు దిగులు చెందుతున్నారు.

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ పట్టణ కేంద్రంతో పాటు చుట్టూ పక్కల గ్రామాల్లో శనివారం వర్షం దంచికొట్టింది. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించాయి. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జొన్న, మొక్కజొన్న కోత దశలో ఉండగా వర్షాలకు మొలకలు వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సోషల్ వెల్ఫేర్ ఏఈగా సతీశ్

ఇచ్చోడ: సోషల్ వెల్ఫేర్ ఏఈగా తుల సతీశ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. నేరడిగొండ ఏఈగా బాధ్యతలు నిర్వహిస్తున్న సతీశ్‌కు అదనంగా ఇచ్చోడ, సొనాల, సిరికొండ, బజార్‌హత్నూర్ ఏఈగా బాధ్యతలు అప్పగిస్తున్న ఆదిలాబాద్ సబ్ డివిజన్ డీఈ సమ్మిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. సతీశ్ మాట్లాడుతూ.. సోషల్ వెల్ఫేర్ శాఖలో పారదర్శకంగా పని చేయనున్నట్లు తెలిపారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు విరాళం

బేల: మండలంలోని సదల్‌పూర్ శివారులోని బైరందేవ్ ఆలయంలో నూతన బైరందేవ్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి శనివారం అడనేశ్వర ఫౌండేషన్ చైర్మన్ సతీష్ పవార్ రూ.10ల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైఎస్ ఎంపీపీ నిపుంగే సంజయ్, ఆలయ కమిటీ చైర్మన్ కొరంగే శ్యాంరావు, సిడాం కుషాల్‌రావు, మెస్రం వాసుదేవ్, వెంకటి, రావుత్ విఠల్, కొడప భీంరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నార్నూర్: గాదిగూడ మండల కేంద్రానికి చెందిన దుర్వా షేకుబాయి గత నెల 24న అనారోగ్యంతో మృతి చెందింది. తల్లి మృతి చెందడంతో తండ్రి గులాబ్ వద్ద ఉన్న పసి బాబుకు పాలు, వైద్యం కోసం గాదిగూడ యూత్ తరఫున రూ. 10,504లు శనివారం కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో శ్రీ కిషన్ మహరాజ్, ఆత్రం మనోహర్ పటేల్, కారో భారీ మారుతి, నగేశ్, రవి, భీంరావు, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

మాట్‌లొద్దిలో వైద్యశిబిరం

నేరడిగొండ: ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్ అన్నారు. శనివారం మండలంలోని మాట్‌లొద్దిలో వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. అలాగే శిశువులు, గర్భిణులకు అవసరమైన టీకాలు వేశారు. ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ, శుభ్రత, పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి, ఆశ కార్యకర్త రామాదేవి, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేయాలి

నేరడిగొండ: మండలంలోని కుప్టి, కుమారి గ్రామాల్లో బీఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరారు. శనివారం మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని తమ గ్రామాలకు బీఎస్ఎన్ఎల్ టవర్ నిర్మించాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

తెగిపడిన విద్యుత్ తీగ.. తప్పిన ప్రమాదం

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో శనివారం ఎల్టీ విద్యుత్ తీగ తెగిపడింది. ఆ సమయంలో అటువైపు నడుచుకుంటు వెళ్తున్న కొందరికి త్రుటిలో ప్రమాదం తప్పింది. వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేసి సిబ్బంది విద్యుత్ తీగకు మరమ్మతులు చేశారు. గత నెల రోజుల్లో మూడుసార్లు విద్యుత్ తీగలు తెగిపోయినప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

అదుపు తప్పితే అంతే



సుంకిడి వద్ద కోతకు గురైన రోడ్డు

ఇచ్చోడ: భారీ వర్షాల కారణంగా పలు ప్రధాన రోడ్లు కోతకు గురయ్యాయి. ఇచ్చోడ మండల కేంద్రం నుంచి సిరికొండ మండలానికి వెళ్లే ప్రధాన ఆర్‌అండ్‌బీ రోడ్డుపై సుంకిడి సమీపంలో కల్వర్టు వద్ద కోతకు గురై ప్రమాదకరంగా మారింది. రాత్రి సమయంలో వాహనదారులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఇరుకు కల్వర్టులతో ఇక్కట్లు

- అదుపు తప్పుతున్న వాహనాలు
- పట్టించుకోని అధికారులు
- నూతన కల్వర్టులు నిర్మించాలని వేడుకోలు



హస్నాపూర్ వద్ద ఇరుకుగా కల్వర్టు

తాంసి: మండలంలోని ఇరుకు కల్వర్టులతో ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వాటిపై నుంచి ప్రయాణించాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. ఎదురుగా ఏ వాహనం వస్తుందో? ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. దశాబ్దాల క్రితం నిర్మించిన కల్వర్టులు శిథిలావస్థకు చేరడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా జిల్లా కేంద్రం నుంచి తాంసి, తలమడుగు మండలాలతో పాటు మహారాష్ట్ర వైపు వెళ్లే అంతర్రాష్ట్ర రోడ్డుపై ఇరుకు కల్వర్టులు ఉన్నాయి. పొన్నారి సమీపంలోని లోలెవల్ వంతెన, హస్నాపూర్, రాంపూర్ సమీపంలోని వంతెనలు ప్రమాదకరంగా మారాయి. ఒక వాహనం వస్తే ఎదురుగా వచ్చే వాహనం ఆగాల్సి వస్తోంది. ఇరువైపులా ఉన్న సిమెంట్ రాళ్లు సైతం కూలిపోయాయి. పలుచోట్ల కోతకు గురయ్యాయి.

నిత్యం వాహనాల రద్దీ..

ఆదిలాబాద్ నుంచి మహారాష్ట్ర వైపు వెళ్లే అంతర్రాష్ట్ర రోడ్డుపై రద్దీ ఉండడంతో జిల్లా కేంద్రం నుంచి తాంసి, తలమడుగు మండలాలకు చెందిన ప్రజలు కూడా రాపోకలు సాగిస్తుంటారు. కల్వర్టులు ఇరుకుగా ఉండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వాహనాలు అదుపు తప్పుతున్నాయి. కనీసం హెచ్చరిక బోర్డులు సైతం ఏర్పాటు చేయలేదు. అధికారులకు విన్నవించినా.. పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నూతన వంతెనలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదాలు జరుగుతున్నాయి..



పొన్నారి సమీపంలో లోలెవల్ కల్వర్టు నుంచి వర్షాకాలంలో వరదనీరు ప్రవహిస్తుంది. దీంతో రాకపోకలు నిలిచిపోతాయి. ఇరువైపులా ఎలాంటి రక్షణ గోడలు లేవు. ఈ ప్రాంతంలో వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు వెంటనే నూతన కల్వర్టు నిర్మించాలి.

– గడుగు గంగన్న, పొన్నారి

వాహనం వస్తే ఆగాల్సిందే



ఇరుకు కల్వర్టుతో ఇబ్బంది పడుతున్నాం. ఎదురుగా వస్తున్న వాహనాలు గమనించకుండా వెళ్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. భారీ వాహనం వస్తే ఆగాల్సి వస్తుంది. కల్వర్టు వద్ద పక్కకు పిల్లర్లు కూడా లేవు.

– దోలే దీపక్, ఆటోడ్రైవర్

ఊరూరా బతుకమ్మ సంబురాలు

బేల: మండలంలోని సాంగిడి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పాటలపై విద్యార్థులు చేసిన నృత్యం ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం అశోక్, ఉపాధ్యాయులు సంతోష్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండలంలోని రెడ్డి కాలనీలో శనివారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. అనంతరం సమీప వాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

నేరడిగొండ: మండలంలోని వడూర్ గ్రామంలో శనివారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను కూడళ్లలో ఉంచి మహిళలు, యువతులు, చిన్నారులు ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను వాగులో నిమజ్జనం చేశారు.

బోథ్: తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ వేడుకలు బోథ్‌లో ఘనంగా ముగిశాయి. మహిళలు, యువతులు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను తీసుకుని, ప్రధాన కూడళ్ల వద్ద గుమిగూడి ఆటపాడారు. సాయంత్రం వేళ, మహిళలంతా బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకువెళ్లి, సమీపంలోని వాగులో నిమజ్జనం చేశారు.

జైనథ్: మండల కేంద్రంలో శనివారం మహిళలు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో ఉంటూ.. సందడి చేశారు. అనంతరం సమీపంలోని వాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. డీజే పాటలకు మహిళలు కోలాటాలాడుతూ నృత్యం చేశారు.



ఇచ్చోడ: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



జైనథ్: నిమజ్జనానికి తీసుకెళ్తున్న మహిళలు



బేల: సాంగిడి ఎంపీపీఎస్‌లో..



నేరడిగొండ: బతుకమ్మలతో యువతులు

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

ఉట్నూర్‌రూరల్: స్థానిక సంస్థ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అన్నారు. శనివారం మండల శాఖ ఆధ్వర్యంలో ఉట్నూర్‌లో సమావేశం నిర్వహించారు. బీజేపీని గెలిపించుకునేందుకు ప్రజలు ఉత్సాహంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల వ్యతిరేకతతో కమలానికి పట్టం కట్టబోతున్నారనే స్పష్టమైన సంకేతాలు అందుతున్నాయన్నారు. ఎన్నికల్లో విజయం దిశగా ప్రతీ కార్యకర్త ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బింగి వెంకటేశ్, ఆరేల్లి రాజలింగం, శ్రీరాంనాయక్, రాజేశ్వర్, బాలాజీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రితేశ్ రాథోడ్

ఏకాగ్రతతోనే జ్ఞానం

ఆదిలాబాద్‌టౌన్: ఏకాగ్రత పెరిగిన కొద్ది జ్ఞానం పెరుగుతుందని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మంద అశోక్ అన్నారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని తిర్పెల్లి ప్రభుత్వ హిందీ పాఠశాలలో మెంటల్ హెల్త్ అండ్ విల్ బీయింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రకాష్, దేవన్న, కరీమ్ అలీ నూరాని, ప్రధానోపాధ్యాయుడు లచ్చిరాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదివాసీల ర్యాలీ వాయిదా



మాట్లాడుతున్న ఆదివాసీ నాయకులు

ఇచ్చోడ: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ.. ఈనెల 6న ఇచ్చోడ మండల కేంద్రంలో నిర్వహించే ఆదివాసీ ర్యాలీని వాయిదా వేస్తున్నట్లు ఆదివాసీ సంఘం నాయకులు తెలిపారు. శనివారం మండలంలోని మేడిగూడ రాయి సెంటర్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ర్యాలీ వాయిదా వేస్తున్నామన్నారు. సమావేశంలో నాయకులు కుంర కోటేశ్, భీంరావు, దేవురావు పాల్గొన్నారు.

'గెలుపే లక్ష్యంగా పని చేయాలి'

భీంపూర్: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని మండల నాయకుడు నరేందర్ యాదవ్ అన్నారు. మండలంలోని అంతర్గావ్ గ్రామంలో శనివారం కార్యకర్తలతో సమావేశం అయ్యారు. పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలపై చర్చించారు. గ్రామస్థాయిలో సమిష్టిగా పని చేసి గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నరేందర్‌యాదవ్

వ్యర్థాలతో అద్భుతాలు

ఆదిలాబాద్‌టౌన్: మున్సిపల్ సిబ్బంది వ్యర్థాలతో వినూత్నంగా అద్భుత ప్రదర్శనలు చేశారు. జిల్లా కేంద్రంలోని గాంధీపార్కులో ట్రెయినీ కలెక్టర్ సలోని చాబ్ర పర్యవేక్షణలో మున్సిపల్ సిబ్బంది సృజనాత్మకత అందరిని ఆకట్టుకుంటుంది. నీటి బాటిళ్లు, కూల్‌డ్రింక్స్, పాడైపోయిన వాహన టైర్లు తదితర వ్యర్థ వస్తువులను వినూత్న శిల్పాలుగా అందంగా తీర్చిదిద్దారు. గాంధీజయంతి సందర్భంగా పార్కును సందర్శించిన కలెక్టర్ మున్సిపల్ సిబ్బంది ప్రదర్శనలను అభినందించారు. వ్యర్థాలను అద్భుతాలుగా మారుస్తూ పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఇలాంటి ప్రదర్శనలు ప్రతీ పట్టణంలో ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు.



ప్రదర్శనలను పరిశీలిస్తున్న కలెక్టర్

పోలింగ్ కేంద్రాల పరిశీలన

జైనథ్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా శనివారం మండలంలోని దీపాయిగూడ, బహుదూర్పు, కూర, కరింజ, కాప్రి గ్రామాల్లో ఎంపీడీవో మహేశ్‌కుమార్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు కల్పించే బాధ్యత గ్రామస్థాయి అధికారులు తీసుకోవాలన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.



పరిశీలిస్తున్న ఎంపీడీవో మహేశ్‌కుమార్

ఎస్పీకి సన్మానం

ఆదిలాబాద్‌టౌన్: శరన్నవరాత్రి, దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణం జరుపుకునేలా కృషి చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా శనివారం ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఆ సమితి జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి ఎస్పీను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సభ్యులు సూర్యకాంత్, రవీందర్, శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

కొలాం సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడికి..

ఆదిలాబాద్‌రూరల్: గత రెండు రోజుల కిందట ఆదిమ గిరిజన కొలాం సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొడప సోనేరావ్‌ను శనివారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ భవనంలో దళిత, గిరిజన సంఘాల నేతలు శాలువా, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. మల్యాల స్వామి, మోతే రాజన్న, మోతే బారికరావు, నక్క రాందాస్, మల్యాల మనోజ్, లింగంపల్లి ప్రసన్నకుమార్, టేకం సోను, కదరపు దేవిదాస్, గజ్జల విలాస్, టేకం జంగు పాల్గొన్నారు.

శారదామాతకు ప్రత్యేక పూజలు

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని శాంతినగర్ కాలనీలో నెలకొల్పిన శాంతి స్వరూపిణి శారదా దేవి అమ్మవారిని సనాతన హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. సమితి జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా శారదా దేవి ఉత్సవాలను వైభవంగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. రానున్న రోజుల్లో సైతం మరింత ఘనంగా నిర్వహించాలని, సమితి తరఫున తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం మండప నిర్వాహకులు సమితి సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు సూర్యకాంత్, కందుల రవీందర్ పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న సమితి ప్రతినిధులు

ఆపరేటర్ల వేతనాలు విడుదల చేయాలి

నేరడిగొండ: సమగ్ర కుటుంబ సర్వేలో పనిచేసిన ప్రైవేట్ డేటా ఆపరేటర్ల వేతనాలను తక్షణమే విడుదల చేయాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీ జిల్లా వైస్ చైర్మన్ రాథోడ్ సందీప్ డిమాండ్ చేశారు. శనివారం ఆపరేటర్లతో పాటు మండల చైర్మన్ నర్సింగ్ దాస్, విలేజ్ కమ్యూనిటీ చైర్మన్ డి.కృష్ణ, కె.మహేందర్‌లతో కలిసి ఎంపీడీవో శేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే సమయంలో నిరుద్యోగ యువతను తాత్కాలిక డేటా ఆపరేటర్లుగా నియమించారని, ఒక్కో దరఖాస్తుకు రూ.30 నుంచి రూ.35 చెల్లిస్తామని అధికారులరు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. యువత తమ వ్యక్తిగత పనులను పక్కనపెట్టి డేటా ఎంట్రీ చేసినా.. పది నెలల వేతనాలు అందలేదని వాపోయారు. ప్రభుత్వం స్పందించకపోతే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



వినతిపత్రం అందజేస్తున్న ఆపరేటర్లు

విద్యార్థుల హాజరుశాతం పెంచాలి

నార్నూర్: దసరా సెలవులు ముగియడంతో విద్యార్థినుల హాజరుశాతం పెంచాలని జీసీడీవో ఉదయశ్రీ అన్నారు. శనివారం గాదిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ పాఠశాలను తనిఖీ చేశారు. క్రీడలు, కరాటేలపై ఆరా తీశారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో విద్యార్థినుల తల్లిదండ్రులతో మాట్లాడి త్వరగా పాఠశాలకు రప్పించే ప్రయత్నం చేయాలన్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై శాఖపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట ఎస్‌వో సరస్వతి రాథోడ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలను తనిఖీ చేస్తున్న జీసీడీవో ఉదయశ్రీ

'ప్రజల చూపు బీఆర్ఎస్ వైపు'

- ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: ప్రజల చూపు బీఆర్ఎస్ వైపు ఉందని బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. తాంసి మండలంలోని వడ్డాడి గ్రామానికి చెందిన పోతగంటి నగేశ్‌రెడ్డి, సయ్యద్ నయీం, అంజద్, మహేందర్, సల్మాన్, స్వామి, ప్రవీణ్, లింగన్న, గంగన్నలు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ కార్యకర్తను కడుపులో పెట్టి చూసుకుంటానని, కష్టం వస్తే ఇంటి పెద్దగా అండగా నిలుస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు భూమన్న, శ్రీనివాస్, అనీష్, లక్ష్మణ్, రాజు, ఫైమీర్, ప్రకాష్ పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

'స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం'

ఆదిలాబాద్‌టౌన్: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రజాసేవ భవన్‌లో బేల, జైనథ్, భోరజ్ మండల నాయకులతో సమావేశం నిర్వహించారు. పోటీకి సిద్ధంగా ఉండే ఆశవాహుల, ఆయా ప్రాంతాల్లో ఉన్న బలబలాలపై సమీక్షించారు. అనంతరం కాంగ్రెస్‌లో పలువురు రిటైర్డ్ ఉద్యోగులు చేరగా, వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మడావి బాపురావు, దేవ్‌రావు, పాచ్చిరాం, సురేశ్, పూసం ఆనంద్‌రావు, మడావి శ్యామ్‌రావు, కోవ గోవర్ధన్, యాదవ్‌రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కంది శ్రీనివాసరెడ్డి

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

భీంపూర్: ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల వైద్యాధికారి నిఖిల్ రాజ్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కామాట్వాడ, కరంజి, గుబిడి, డబ్బకుచ్చి, అట్నంగూడ, జెల్కోరి, భగవాన్పూర్ గ్రామాల్లో గర్భిణులకు, శిశువులకు వైద్య పరీక్షలు చేసి టీకాలు వేశారు. పౌష్టికాహారంతోనే ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి లింగంపల్లి జ్ఞానేశ్వర్, పర్యవేక్షకులు రూహిదాస్, సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

పరామర్శ

బజార్‌హత్నూర్: మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ టీచర్ లక్కం శంకర్ సోదరుడు లక్కం నడ్పి మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీ గోడం నగేశ్ శనివారం గ్రామానికి చేరుకొని కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీ వెంట పీఏసీఎస్ చైర్మన్ మేకల వెంకన్న, పోరెడ్డి శ్రీనివాస్, అల్కే గణేష్, చట్ల సుఖ్‌దేవ్, నానం రమణ, రాజేశ్వర్, కొత్త శంకర్ ఉన్నారు.

బోథ్: ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానందం శనివారం సొనాల మండలంలోని చింతల్ బోరి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు దిగోడె విష్ణును పరామర్శించారు. కొన్ని రోజుల క్రితం దిగోడే విష్ణు చిన్న నాన్న మృతి చెందారు. పరామర్శించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నేరడిగొండ: మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన ఏలేటి నవనీత్ రెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ శనివారం వారి నివాసానికి చేరుకొని బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట తిత్రే నారాయణ్ సింగ్, మందుల రమేశ్, ఏలేటి రాజశేఖర్ రెడ్డి, నాయిడి రవి, బొజ్జ సాయన్న ఉన్నారు.